# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 12-09-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **భారత ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఈ రోజు ప్రమాణస్వీకారం చేశారు.**
2. **అతిసారపై ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు**
3. **తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు దర్శించుకున్నారు.**
4. **తిరుపతిలో జరుగుతున్న ప్రాంతీయ పర్యాటక పెట్టుబడిదారుల సదస్సులో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు.**
5. **అనంతపురం జిల్లాలో ఆర్టీసీ బస్సు బోల్తా పడిన ఘటనలో 10 మంది గాయపడ్డారు.**

==========================

భారత ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఈ రోజు ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.

వాయిస్ 18 సెకన్లు

ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి  నరేంద్ర మోదీతోపాటు, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, నితిన్ గడ్కరీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్‌కల్యాణ్‌లు పాల్గొన్నారు.వీరితో పాటు  మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యానాయుడు హాజరయ్యారు.

--------------------------

అతిసారపై ప్రభుత్వం యంత్రాంగం అప్రమత్తంగా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. విజయవాడ రాజరాజేశ్వరి పేటలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మంత్రి నారాయణ పార్లమెంట్ సభ్యులు  కేశినేని శివనాథ్‌తో కలసి ఆయన ఈ రోజు సందర్శించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడి రోగులకు అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. రోగులకు అందించే సేవలు, పరిసరాల పరిశుభ్రత, భవిష్యత్తులో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి

మాట్లాడుతూ ,

వాయిస్ 34 సెకన్లు

---------------------------

నరసాపురానికి వందేభారత్ రైలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఈ రోజు నిర్వహించిన 'చాయ్ పే చర్చ' కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌లో కలిసి పాల్గొన్న ఆయన స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ.. జిల్లాలో రైల్వే, జాతీయ రహదారుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నరసాపురం వరకు వందేభారత్ రైలుతో పాటు అత్తిలిలో ఎక్స్‌ప్రెస్ రైళ్లు, తాడేపల్లిగూడెంలో వందేభారత్ హాల్ట్, అరుణాచలంకు రైలు సర్వీసులు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి తెలిపారు.

---------------------------

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు దర్శించుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు కార్యనిర్వహణాధికారి వెంకయ్య చౌదరి నిర్మలా సీతారామన్ కు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయంలో ఈ ఉదయం స్వామివారి అభిషేక సేవలో పాల్గొన్ని కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో కేంద్రమంత్రికి పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

---------------------------

కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఆర్థికంగా వెసులుబాటు కల్పించేలా వస్తు సేవల పన్ను జీఎస్టీలో మార్పులు చేయడాన్ని కృష్ణా జిల్లా ప్రజలు స్వాగతిస్తున్నారు. ఈ మార్పుల ద్వారా నిత్యావసర వస్తువులతో పాటు ఆహార పదార్థాల ధరలు తగ్గుతాయని మచిలీపట్నంకు చెందిన వ్యాపారి బండి రామకృష్ణ ఆకాశవాణికి తెలియజేస్తూ,

వాయిస్ 26 సెకన్లు

---------------------------

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన తిరుపతిలో ప్రాంతీయ పర్యాటక పెట్టుబడి దారుల సదస్సు ఈ రోజు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడం, ప్రైవేట్ పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా ఈ సదస్సు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సమావేశంలో పర్యాటక రంగ అభివృద్ధి, అవకాశాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై పెట్టుబడిదారులకు మంత్రి వివరించారు. కొత్త పెట్టుబడుల ప్రతిపాదన, తిరుపతిని సమావేశాలు, సదస్సులు, వినోద రంగం గమ్యస్థానంగా ప్రోత్సహించడం, హౌస్ బోట్లు, పర్యాటకంతో పాటు టూర్ ప్యాకేజీల అనుసంధానం, కొత్త పర్యాటక విధానంపై ఈ సదస్సులో చర్చిస్తున్నారు.

---------------------------

అనంతపురం జిల్లాలో ఆర్టీసీ బస్సు బోల్తాపడిన ఘటనలో ఈ రోజు 10 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. రాయదుర్గం నుంచి బెలుగుప్ప మీదుగా అనంతపురం వెళ్తుండగా నక్కలపల్లి వద్ద మలుపు తీసుకుంటూ పొలాల్లోకి వెళ్లి బోల్తా పడడంతో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించామని చెప్పారు. ఈ ఘటనపై రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందించారు

ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురికావడం బాధాకరమని గాయపడిన వారికి మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని అధికారులను ఆదేశించారు.

---------------------------

రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాల కలెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌గా ఎన్. ప్రభాకర్‌రెడ్డి, విజయనగరం కలెక్టర్‌గా ఎస్. రామసుందర్‌రెడ్డి నియమితులయ్యారు. తూర్పుగోదావరికి– కీర్తి చేకూరి, గుంటూరు– తమీమ్ అన్సారియా, పల్నాడు - కృతిక శుక్లా, బాపట్ల జిల్లా కలెక్టర్– వి. వినోద్‌కుమార్ నియతులవ్వగా... ప్రకాశం జిల్లాకు– పి. రాజాబాబు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుకు –హిమాంశు శుక్లా, అన్నమయ్య జిల్లా– నిషాంత్‌కుమార్, కర్నూలు– ఎ. సిరి, సత్యసాయి జిల్లా– ఎ. శ్యామ్ ప్రసాద్, అనంతపురం జిల్లా కలెక్టర్‌గా ఓ. ఆనంద్ నియమితులయ్యారు.

---------------------------

వృద్దుల కోసం అమలు చేస్తున్న వయో వందన ఆరోగ్యబీమా పథకానికి వయసు పరిమితిని తొలగించాలని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి వీరేంద్రకుమార్‌ను రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి కోరారు. ఢిల్లీ నుంచి దృశ్యమాధ్యమ విధానంలో నిర్వహించిన వికసిత్ భారత్ 2027 సమావేశంలో అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి మంత్రి పాల్గొన్నారు. ఈ సమావేశంలో శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ దివ్యాంగుల చట్టాలపై దేశంలోని అన్ని విద్యాసంస్థల్లో అవగాహన కల్పించాలని కోరారు. వృద్ధ మహిళలకు ప్రత్యేక రాయితీలు కల్పించి సులభ వడ్డీతో రుణాలు ఇవ్వాలన్నారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్ధాలపై పాఠశాలలు, కళాశాలల స్థాయిల్లో విద్యార్థులకు పాఠ్యాంశం ప్రవేశపెట్టాలని మంత్రి కోరారు.

---------------------------

ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరంలో రానున్న రెండు రోజుల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రం లోని పలు జిల్లాలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి ఎల్. నారాయణ తెలియజేస్తూ,

వాయిస్ 25 సెకన్లు

---------------------------

మహిళల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశ వ్యాప్తంగా ఈ నెల 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరుకు ప్రత్యేక వైద్య శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు " స్వస్త్ నారీ–స్వశక్త్ పరివార్ అభియాన్ "నినాదంతో ప్రాథమిక, పట్టణ, ప్రాంతీయ, జిల్లా, ఆసుపత్రుల్లో ఈ వైద్య శిబిరాలు జరుగనున్నాయని చెప్పారు.

=====================